ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - కోటనందూరు

భీమవరపుకోట గ్రామంలో మంగళవారం స్థానిక సర్పంచ్ జగతాల వీరబాబు, ఎంపిటిసి సభ్యులు కొత్తపల్లి మాణిక్యాలరావు ఆధ్వర్యంలో విజన్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి పలు గ్రామాల నుంచి 75 మందికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వీరిలో 25 మందికి కంటి ఆపరేషన్ చేయాల్సివుందని వైద్యులు ధనుంజయ్ ఉమామహేశ్వరి, మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గంట అప్పారావు, సిరిపరెడ్డి రమణ, దండా కొండబాబు, అల్లంపల్లి ఆనందరావు, సిమ్మపూడి నాగేశ్వరరావు, మేడప రెడ్డి నాయుడు, నడిగట్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు వింటూ.. వినతులు స్వీకరిస్తూ..

అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల్లో సాగిన లోకేష్ పాదయాత్ర

ప్రజాశక్తి -అమలాపురం, అమలాపురం రూరల్, ముమ్మిడివరం

సమస్యలు వింటూ, వినతులు స్వీకరిస్తూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యాత్ర మంగళవారం సాగింది. అమలాపురం మండలం పేరూరు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన యాత్ర అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల్లో సాగింది. యాత్రలో సమావేశాలు, వివిధ సామాజిక వర్గాలు, యువతతో ముఖాముఖి వంటి వాటికి ప్రాధాన్యత ఇచ్చారు. మహిళలు, యువత, వృద్ధులను కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. తొలుత పేరూరు క్షత్రియ కళ్యాణ మండపం వద్ద జిల్లా ఆక్వా రైతులతో ఆయన సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆక్వా రంగం కుదేలవ్వడానికి ప్రభుత్వ విధానాలే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే ఆక్వా రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అమలాపురం క్లాక్ టవర్ సెంటర్లో బండారులంక చేనేత కార్మికులు యువనేత లోకేష్ను కలిసి వినతిపత్రం అందించారు. చేనేత వస్త్రాల అమ్మకాలపై 30శాతం రిబేటు ఇవ్వట్లేదన్నారు. ఆరోగ్యబీమా పథకాలను ఎత్తేశారన్నారు. దీనిపై లోకేష్ స్పందించారు. ఆత్మహత్యలు చేసుకున్న నేతన్నల కుటుంబాలను కనీసం పరామర్శించే తీరిక కూడా ముఖ్యమంత్రికి లేకపోయిందని విమర్శించారు. టిడిపి అధికారంలోకొచ్చాక చేనేత వస్త్రాలపై జిఎస్టిని రద్దు చేస్తామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ను అందిస్తామని తెలిపారు. అలాగే వికలాంగులు పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందించారు. అమలాపురం హైస్కూల్ సెంటర్లో శెట్టిబలిజ సామాజిక వర్గీయులు లోకేష్ను కలిసి వినతిపత్రం అందించారు. బిసిలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని లోకేష్ వారికి తెలిపారు. అమలాపురం భట్నవిల్లిలో పి.గన్నవరం మాలమహానాడు ప్రతినిధులు యువనేత లోకేష్ను కలిసి వినతిపత్రం అందించారు. దళితులపై జరుగుతున్న దాడులు, రద్దయిన సంక్షేమ పథకాల వల్ల కలుగుతున్న నష్టాన్ని ఆయనకు వివరించారు. ఎస్సి వర్గీకరణకు మద్దతు ఇవ్వరాదని కోరారు. లోకేష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ దళితులకు దక్కాల్సిన రూ.28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి అన్యాయం చేసిందన్నారు. తాము అధికారంలోకి వస్తే రద్దుచేసిన 27 సంక్షేమ పథకాలను పునరుద్దరిస్తామన్నారు.

అభిమానుల మధ్య లోకేష్

యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం

యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని లోకేష్ తెలిపారు. భట్నవిల్లిలో యువతతో ముఖాముఖిలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత పవర్ ఏంటో మొదటి సారి ఓటర్లుగా జగన్‌కి చూపించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం నిరుద్యోగులకు పూర్తిగా అన్యాయం చేసిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రారంభిస్తామన్నారు. యువత రాజకీయాల్లోకి రావాన్నారు. ప్రతి ఏడాదీ పద్ధతి ప్రకారం అన్ని ప్రభుత్వ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. అధికారంలోకి వస్తే కేజీ నుంచి పీజీ వరకూ సిలబస్‌ను ప్రక్షాళన చేస్తామన్నారు. రాష్ట్రాన్ని వైసిపి సర్కారు గంజాయిమయం చేసిందన్నారు. ఏ పంటకీ లేని ధర గంజాయికి ఉందన్నారు. టిడిపి - జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి లేకుండా చేస్తాన్నారు. జగన్ పాలన ముగిసే సరికి ఎపి అప్పు రూ.12 లక్షల కోట్లకు చేరుతుందన్నారు. అమర్ రాజా లాంటి అనేక కంపెనీలను పక్క రాష్ట్రానికి తరిమేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. గ్రూప్- 1, గ్రూప్-2, గ్రూప్-3 పోస్టుల భర్తీ లేనేలేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫిజియథెరపీ పోస్టులు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని తెలిపారు. ఎంపిలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని, రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతుందని విమర్శించారు. యువత గమనించి టిడిపి, జనసేన కూటమికి పట్టం కట్టాలని కోరారు. ఆయన వెంట టిడిపి నాయకులు హరీష్ మాథూర్, అయితాబత్తుల ఆనందరావు, మెట్ల రమణబాబు తదితరులు ఉన్నారు.

బస్సులో బామ్మను పలుకరిస్తూ...



పూలేకు నివాళులర్పిస్తూ...

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యం

పజాశక్తి - కాకినాడ

హంసవరంలో నూతనంగా నిర్మించిన 132/33 కేవి విద్యుత్ ఉప కేంద్రం ద్వారా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌సరఫరా జరగనుందని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అన్నారు. మంగళవారం సిఎం జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో పలు సబ్ స్టేషన్లను ప్రారంభించారు. తుని మండలం హంస వరంలో రూ.24.64 కోట్ల వ్యయంతో 132/33 కేవి విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, ట్రాన్స్‌కో, ఇపిడిసిఎల్ అధికారులతో కలిసి కలెక్టరేట్ నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా పాల్గొని మాట్లాడారు. మారుమూలగా ఉన్న తొండంగి మండలానికి ప్రస్తుతం సుదూరంలో ఉన్న పిఠాపురం, ప్రత్తిపాడు, పాయకరావుపేట 132 కేవీ ఉప కేంద్రాల నుంచి విద్యుత్ సరఫరా జరుగుతోందని, అందువల్ల లో ఓల్టేజి, అంతరాయాల సమస్యలు ఎదురౌతున్నాయన్నారు. నూతనంగా దగ్గరలోనే తుని మండలం హంసవరంలో నిర్మిస్తున్న 132/33 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ ద్వారా తొండంగి మండలం తోపాటు తుని, శంఖవరం మండలాల వినియోగదారులకు కూడా మెరుగైన విద్యుత్ సరఫరా అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి ట్రాన్స్ కో ఎస్ఇ ఎ.గురుబాబు, ఇఇ జె.రామారావు, కాకినాడ డిఇ జి.ప్రసాద్, జగ్గంపేట ఇఇ కె.రత్నాలరావు, హంసవరం సర్పంచ్ ఆర్.మేరీ అవినాష్, ట్రాన్స్‌కో, ఇపిడిసిఎల్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవండి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి అండగా నిలవాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు కోరారు. మండలంలోని ఉండూరులో రూ. 1.70 కోట్లతో నిర్మించిన సచివాలయం, వెల్నెస్ సెంటర్, ఆర్‌బికెల సముదాయాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ టిడిపి పాలనలో ప్రభుత్వ పథకాలు అందని ద్రాక్షాగా ఉండేవని, ప్రస్తుత ప్రభుత్వంలో వాలంటీర్, సచివాలయం వ్యవస్థల ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు వస్తున్నాయని తెలిపారు. గ్రామానికి వచ్చిన దొరబాబుకు గ్రామ సర్పంచి సత్యాడి ధనలక్ష్మి సత్యనారాయణ, ఉప సర్పంచి కొప్పిరెడ్డి రాధాకృష్ణల ఆధ్వర్యంలో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ డి.శ్రీలలిత, ఇఒపిఆర్‌డి సత్యరెడ్డి, వైసిపి నాయకులు ఎలిశెట్టి నరేష్, తలారి దొరబాబు, తాటికొండ అచ్చిరాజు, గ్రామ కార్యదర్శి తోట సత్యనారాయణ, పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దవులూరి

పట్టాలను అందుకున్న లబ్ధిదారులు

రైతులకు కొండపోడు పట్టాల పంపిణీ

ప్రజాశక్తి - శంఖవరం

మండలంలోని పలు గ్రామాల్లో రైతులకు కొండ పోడు పట్టాలు పంపిణీ చేశారు మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ కె.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జి.కొత్తపల్లి, వి.వెంకటాపురం, శంఖవరం, శంకవరం, గౌరీంపేట, పి మల్లాపురం గ్రామాల్లో 234 మంది రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు ఈగల విజయదుర్గ, రామిశెట్టి ఏసు బాబు, వైసిపి నాయకులు ఈగల అప్పారావు పాల్గొన్నారు.

కాండ్రకోటలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కాండ్రకోట గ్రామంలో మంగళవారం కాకినాడ మెడి కవర్, కాండ్రకోట జగదీష్ మెడికల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 300 మందికి ఉచితంగా వైద్య పరీక్షల నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో కాండ్రకోట, సిరివాడ, మరలావా, తూర్పు పాకలు, ఉలిమేశ్వరం, చదలాడ, గుడివాడ గ్రామాలకు చెందిన రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో రాయవరపు పూర్ణచందర్రావు, వైద్య బందం పాల్గొన్నారు.

రోజుల తరబడి ఆరబోత

-తేమ శాతం తగ్గించడానికి అగచాట్లు
-అదనపు ఖర్చులు భరించలేకపోతున్న అన్నదాతలు
-పట్టించుకోని అధికార యంత్రాంగం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

పిఠాపురం మండ లం చిత్రాడ గ్రామానికి చెందిన ఆదిరెడ్డి సన్యాసిరావు మూడు ఎకరాలు కౌలుకు సాగు చేస్తు న్నాడు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటాయో తెలియక యంత్రం ద్వారా కోత కోసి నాలుగు రోజులుగా ధాన్యాన్ని రోడ్డుపై ఆరబెడు తున్నాడు. ఇద్దరి కూలీలకు రోజుకి రూ.1600 ఖర్చు అవుతుంది. 17 శాతం లోపు తేమ రావా లంటే ఇంకోరోజు ఆరబెట్టాలని ఆర్‌బికె సిబ్బంది తెలిపారని చెబుతున్నాడు. తేమ శాతం నిబంధన వలన ఎకరాకు రూ.2 వేలు అదనపు ఖర్చు అవుతుందని ఆయన తెలిపారు.

పిఠాపురం రోడ్డులో ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్న రైతులు

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు ధాన్యాన్ని అమ్మాలంటే అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రధానంగా తేమశాతం నిబంధన పక్కాగా అమలు చేస్తుండడంతో రోజుల తరబడి ధాన్యాన్ని ఆరబోసేందుకు అనేక అవస్థలు పడుతున్నారు. తేమ శాతం తగ్గించడానికి అదనపు ఖర్చు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. కాకినాడ జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ లో 2.40 లక్షల ఎకరాల్లో రైతులు వరిని సాగు చేయగా 266 ఆర్‌బికెల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తోంది. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 80 వేల ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయి. కేంద్రాలు ఏర్పాటు చేసి నెల రోజులు కావస్తున్నా సుమారు 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయగలిగారు. ముఖ్యంగా తేమ శాతం నిబంధన వలన రైతులు నాలుగు నుంచి వారం రోజుల పాటు ధాన్యాన్ని ఆరబెట్టాల్సి వస్తుంది.

అదనపు భారం

ఆది నుంచి ధాన్యం రైతులకు కష్టాలు తప్పడం లేదు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పినప్పటికీ అనేక కొర్రీలు పెడుతుంది. దీంతో తేమశాతం తగ్గించడానికి రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. ధాన్యాన్ని ఎండలో ఆరబెట్టేందుకు అదనపు భారాన్ని భరిస్తున్నారు. ఎకరాకు రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు ఆరబెట్టేందుకు అదనపు కూలి ఖర్చులు అవుతున్నాయని పలువురు రైతులు చెబుతున్నారు. ఇప్పటికే భారీగా పెట్టుబడులు పెరిగిపోగా ప్రభుత్వం ఇస్తున్న గిట్టుబాటు ధర ఏమాత్రం సరిపోవటం లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. అన్ని పరిస్థితులు అనుకూలిస్తే పెట్టిన పెట్టుబడి సొమ్ములు మాత్రమే వస్తున్నాయి. రైతు ఎంత కష్టపడినా తగిన ఫలితం ఉండడం లేదు. ఈ నేపథ్యంలో కొనుగోలుకు నిబంధనలు విధించడంతో అనేక సమస్యల్ని ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తేమ పేరుతో ఆలస్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేస్తే కొంత మేలు చేసినట్లు అవుతుందని నిపుణులు చెబుతున్నారు.

నాలుగు రోజులుగా ఆరబోస్తున్నాను

పిఠాపురం-కాకినాడ జాతీయ రహదారిపై గత నాలుగు రోజులుగా ధాన్యాన్ని ఆరబోస్తున్నాను. మరో 2 రోజులు ఆర పెడితేనే గాని ఆర్‌బికె సిబ్బంది ధాన్యాన్ని తీసుకెళ్ల మని చెబుతున్నారు. రోజుకి నలుగురు కూలీలకు రూ.3 వేలు వరకు ఖర్చు చేయాల్సి వస్తుంది. తేమశాతం నిబంధనను పక్కన పెట్టి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.

-కర్రి బాబురావు, చిత్రాడ, పిఠాపురం మండలం

ఇబ్బందులు పడుతున్నాం

అష్ట కష్టాలు పడి సాగునీరు సక్రమంగా అందని పరిస్థితుల్లో ఏదో రకంగా కొంత పంట చేతికి దక్కింది. అయితే ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి పెడుతున్న నిబంధన వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. తేమశాతం ఆర్‌బికె వద్ద ఒకలా.. రైస్ మిల్లు వద్దల మరోలా చూపెడుతున్నారు. తేమ ఎక్కువగా ఉంటుందనే పేరుతో ధాన్యంలో కోత విధిస్తున్నారు.

-దొడ్డ సూరిబాబు, రామవరం, జగ్గంపేట మండలం

'క్రియా' పోటీల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కోటనందూరు

నవంబర్ 25 మరియు 26 వ తేదీల్లో కాకినాడ జెఎన్‌టియులో నిర్వహించిన క్రియ (రాష్ట్ర స్థాయి బాలల పండుగ) పోటీల్లో అంతర్ పాఠశాలల సాంస్కృతిక విభాగంలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు 96 మంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నారని విద్యాసంస్థల అధినేత సిహెచ్‌వికె. నరసింహారావు తెలిపారు. లఘు నాటికలు, శాస్త్రీయ, జానపద నృత్యాలు, సంగీతం, బృందగాన పోటీలు, విచిత్ర వేషధారణ, స్టోరీ టెల్లింగ్, క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం, మట్టితో బొమ్మలు చేయడం, మోడల్ మేకింగ్, ప్రాజెక్ట్ వర్క్, సైన్స్ ప్రయోగాలు, ఇంగ్లీష్/హిందీ రోల్ ప్లే, మ్యాప్ పాయింటింగ్, కంప్యూటర్ స్కిల్స్ వంటి వివిధ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 8 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో తమ సంస్థకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో బహుమతులు గెలుచుకోవడం హర్షణీయమన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

విద్యార్థులతో సంస్థ అధినేత నరసింహారావు

ఉత్సాహంగా పెయ్య దూడల ప్రదర్శన

ప్రజాశక్తి - తాళ్లరేవు

పెయ్య దూడల ఉత్పత్తి పథకంలో భాగంగా ఎపి పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పి.మల్లవరం పంచాయతీ పత్తిగొందిలో పెయ్య దూడల ప్రదర్శన పోటీ నిర్వహిం చారు. ఈ పోటీని ఎంపిపి రాయుడు సునీత గంగాధర్ ప్రారంభించి రైతుల ఇంట పెయ్యదూడలు పుట్టాలి, రైతన్నకు లక్ష్మి కళ పట్టాలి అని అన్నారు.. ఈ సందర్భంగా తాళ్లరేవు పశు వైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి.బ్రహ్మవేద, స్థానిక వెటర్నరీ వైద్యులు డి. సుధ, పెయ్యదూడల ఉత్పత్తికి పాటించాల్సిన పద్ధతుపై రైతులకు అవగాహన కల్పించారు. కృత్రిమ గర్భధారణ పద్ధతిలో ప్రభుత్వం ఉచితంగా అందించే లింగ నిర్ధారిత వీర్యం ద్వారా పెయ్యదూడలు ఉత్పత్తి చేయవచ్చని అన్నారు.. శ్రీనివాస వీర్రాజుకు చెందిన ఒంగోలు జాతి పెయ్యదూడకు ప్రథమ, డి.వాసురాజుకు చెందిన గిర్ జాతి దూడకు ద్వితీయ, అనుసూరి కొండయ్యకు చెందిన జెర్సీ జాతి దూడకు తతీయ బహుమతులు, గుత్తుల మహేష్, రాయుడు నాగేశ్వరరావులకు చెందిన పుంగనూరు జాతి దూడలకు ప్రత్యేక బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం ఎఎంసి ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, జడ్‌పిటిసి దొమ్మేటి సాగర్, వైస్ ఎంపిపి ధూళిపూడి నాగేంద్రప్రసాద్, స్థానిక సర్పంచ్ దున్న సత్యనారాయణ, ఉప సర్పంచ్ పంపన రామకృష్ణ, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రథమ బహుమతిని గెలుసుకున్న ఒంగోలు జాతి దూడ

వైసిపితోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం

ప్రజాశక్తి - గండేపల్లి

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని ఎన్‌టి రాజాపురం సచివాలయం వద్ద జడ్‌పిటిసి పరిమి వెంకట లక్ష్మి మంగ తాయారు బాబు, సర్పంచ్ బిక్కిన దేవీ దుర్గా గంగాధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం మంగళవారం జరిగింది. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించి, అభివృద్ధి సంక్షేమ బోర్డును ఎంఎల్‌ఎ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ ఎన్‌టి రాజాపురం, కె.గోపాలపురం గ్రామాల్లో సుమారు రూ.24 కోట్లతో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, ఏ ప్రభుత్వం చేపట్టనివిధంగా జగన్ ప్రభుత్వం ప్రతి కుటుంబం ఆర్థిక పరిస్థితిని సాధించే విధంగా ఆదుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చలగళ్ళ దొరబాబు, వైస్ ఎంపిపి కుంచే రాజా, ఎఎంసి ఛైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, సొసైటీ అధ్యక్షులు కేతిన బాబి, పార్థసారథి, ఎంపిడిఒ వెంకటరామన్, కార్యదర్శి తరంగిణి పాల్గొన్నారు.

పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ చంటిబాబు

కార్టూన్ 'నిజం'

పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - యంత్రాంగం

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలువురు పిలుపునిచ్చారు. పూలే వర్ధంతి సందర్భంగా జిల్లాలోని పలు మండలాల్లో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **కాకినాడ** స్థానిక జిజిహెచ్ సెంటర్‌లోని పూలే విగ్రహానికి జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, కాకినాడ అర్బన్ ఎఎంసి ఛైర్ పర్సన్ పసుపులేటి వెంకట లక్ష్మి, అయ్యారక కార్పోరేషన్ ఛైర్ పర్సన్ ఆవాల రాజేశ్వరి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నౌడు రాజేశ్వరి, అద్దంకి శ్రీనివాసరావు, డివి.రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో పూలే చిత్రపటానికి మాజీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గ్రంధి బాబ్జి, ఓమ్మి బాలాజీ, వనపర్తి బద్రి, తదితరులు పాల్గొన్నారు. **కోటనందూరు** తుని పట్టణంలో పూలే విగ్రహాలకు తుని మున్సిపల్ ఛైర్ పర్సన్ ఏలూరు సుధారాణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రేలంగి రమణ, గౌడ్ షేక్ వాజా, వైస్ ఛైర్మన్ పామర్తి మహేష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. **తాళ్లరేవు** స్థానిక పంచాయితీ కార్యాలయంలో పూలే అంబేద్కర్ స్టడీ సర్కిల్ కన్వీనర్ గుత్తుల మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పూలే వర్థంతిలో పంచాయతీ కార్యదర్శి ఎన్.శంకర నారాయణ తదితరులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి వేణుగోపాల్, వివిధ ప్రజా సంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, పెయ్యల రమేష్, వడ్డి ఏడుకొండలు, అత్తిలి బాబురావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే టిడిపి మండల కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ధూళిపూడి వెంకటరమణ, మందాల గంగ సూర్యనారాయణ, నడింపల్లి వినోద్, తదితరులు పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ డి.శ్రీ లలిత అధ్యక్షతన నిర్వహించారు. ఎంపిపి సత్తిబాబు, తదితరులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి కర్రీ హరికృష్ణ సత్యారెడ్డి, ఎఒ మంగతాయారు, సిబ్బంది గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** రూరల్ మండలంలోని వాకలపూడి, మహాలక్ష్మి నగర్‌లోని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంత లక్ష్మి స్వగృహం వద్ద పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పిల్లి కళ్యాణ్, మిరపల ప్రకాష్, బొజ్జ సాంబశివరావు, పిల్లి విజయ్ గోపాల్, పిల్లి వెంకటేశ్వరరావు, నక్క రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెసి ఇలక్కియ, తదితరులు

నేరాలు ఘోరాలు

25 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రతిపాడు ఏలేశ్వరం మండలాల్లోని పలు గ్రామాల్లో ఎస్ఈబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిపాడు ఎస్ఈబి సిఐ పి.అశోక్ మాట్లాడుతూ పెదశంకర్లపూడి గ్రామ సమీపంలో సారా తయారీకి నిల్వ ఉంచిన 400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని ఒకరిపై కేసు నమోదు చేశామన్నారు. ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో 5 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని మహిళపై కేసు నమోదు చేశామని చెప్పారు. ఈ దాడుల్లో ఎస్ఐ ఎస్వి బి.శ్రీనివాసరావు, సిబ్బంది కృష్ణార్జున, వెంకన్న దొర, రాంబాబు, వెంకటేశ్వరరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితులకు జైలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలోని చింతపల్లి సూరన్న నగర్‌కి చెందిన అయినవిల్లి ప్రసాద్ ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డ కేసులో నిందితులకు ఏడాది జైలు శిక్ష విధించినట్లు రామచంద్రపురం ఎస్ఐ సురేష్ బాబు మంగళవారం తెలిపారు. అయినవిల్లి ప్రసాద్ పనిపై తణుకు వెళ్లగా, ఇంటిలో సుమారు 20 గ్రాముల బంగారం, రూ.30 వేల నగదు చోరీ అయ్యింది. దీనిపై రామచంద్రపురం టౌన్ ఎస్ఐ డి.సురేష్ బాబు కేసు నమోదు చేశారు. డిఎస్‌పి టిఏకె.ప్రసాద్ పర్యవేక్షణలో, సిఐ వి.దుర్గారావు ఆధ్వర్యంలో దర్యాప్తు చేశారు. రాజానగరం మండలం పరిధిలోని రాధేయపాలెం గ్రామానికి చెందిన రెడ్డి సురేష్, సంధ్యాల గోవింద రాజు ను అరెస్ట్ చేసి వారి నుండి దొంగిలించిన సొత్తును రికవరీ చేసి కోర్టులో హాజరు పరిచారు. నేరం రుజువు కావడంతో మెజిస్ట్రేట్ నాగేశ్వర్ నాయక్ నిందితులకు ఒక సంవత్సరం జైలు శిక్ష విధించారు. రామచంద్రపురం ఎస్ఐ డి.సురేష్ బాబు, కోర్టు కానిస్టేబుల్ వెంకట్రాజులను ఎస్‌పి ఎస్.శ్రీధర్ అభినందించారు.

కూలి అడిగిన కూలీలపై దాడి

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని ఆదివారం పేటకు చెందిన దళిత కూలీలు నెలరోజులుగా లైటింగ్ పనులుచేస్తున్నారు. యజమానిని కూలి అడిగితే తమపై దాడి చేసి, బెదిరించారని, కులం పేరుతో దూషించారని వారు ద్రాక్షారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇవి. మలక జగ్గారావు, సాదే రాము, మోర్ల శ్రీను, సాదే సత్తిబాబులు కె.గంగవరం గ్రామానికి చెందిన వాసంశెట్టి నాగరాజు వద్ద లైటింగ్ పనులు చేస్తున్నారు. నెలరోజులుగా కూలి చెల్లించకపోవడంతో, కూలి అడగ్గా యజమాని నాగరాజు తమపై దాడిచేశారని బాధితులు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పనిలో గాయపడి కాలు విరిగిన జగ్గారావు వైద్యం కూడా చేయించకుండా వదిలేశారని అతనిపై చర్యలు తీసుకుని తమకు కూలి ఇప్పించాలని ద్రాక్షారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

కూల్‌డ్రింక్ అనుకుని పొరపాటున పురుగుల మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందాడు. పోలీసులు వివరాలు ప్రకారం మండలంలోని ర్యాలీ గ్రామానికి చెందిన తోరాటి భాను శ్రీను (28) జెసిబి ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. ఈనెల 27న వాడపల్లి లంకలో జెసిబితో పనిచేస్తున్న సమయంలో తన వద్ద ఉన్న కూల్ డ్రింక్ అనుకుని పక్కనే ఉన్న పురుగుల మందు తాగాడు. దీంతో విషయం తెలుసుకున్న స్థానికులు యువకుడిని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించారు. మంగళవారం అతని పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీనిపై మృతుడు తల్లి వీర వేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ బి.వి.శివకుమార్ తెలిపారు.

తమ్ముడి చేతిలో అన్న హత్య

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆస్తి తగాదాల నేపథ్యంలో మంగళవారం తమ్ముడిని గుణపంతో హత్య చేసిన సంఘటన గుడివాడ గ్రామంలో చోటుచేసుకుంది. మండలంలోని గుడివాడ గ్రామానికి చెందిన నల్లంశెట్టి త్రిమూర్తులు, ఉదయ భాస్కరులు అన్నదమ్ములు. వీరి మధ్య ఆస్తి పంపకానికి సంబంధించి 3 నెలలుగా వివాదం జరుగుతుంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఇంటి వద్ద అన్నదమ్ముల మధ్య వివాదం చెలరేగి ఘర్షణకు దారి తీసింది. ఈ ఘర్షణలో అన్న త్రిమూర్తులు గుణపంతో ఉదయ భాస్కర్(55)పై దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా ప్రాంతానికి పెద్దాపురం సిఐ రవికుమార్, ఎస్ఐ వి.సురేష్ చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరణించిన ఉదయ భాస్కర్‌కు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ రవికుమార్ తెలిపారు.

వైసిపి హయంలో ప్రజాపాలన

ప్రజాశక్తి - పెద్దాపురం

రాష్ట్రంలో ప్రజాపాలన జగన్‌తోనే సాధ్యమని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మండలంలోని గోరింట గ్రామంలో మంగళవారం జగనే మళ్లీ రావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పరిపాలన సిఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, వైస్ ఎంపిపి మిరియాల రాజా, బర్రె రామ గోవిందు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యానాం వార్తలు

వికసిత్ భారత్ సంకల్పయాత్ర

ప్రజాశక్తి - యానాం

మహిళలకు గ్యాస్ స్టవ్‌లను ఇస్తున్న ఎంఎల్ఎ అశోక్

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రను మంగళవారం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రారంభించారు. యానాం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఆర్ఎఒ మునిస్వామి ఆధ్వర్యంలో జరుగుతోంది. స్థానిక కనకాల పేట, టీవీ నగర్, న్యూ బస్టాండ్ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మరో మూడు రోజులపాటు యాత్ర కొనసాగుతుందని మునిస్వామి తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు గ్యాస్ స్టవ్‌లను ఎంఎల్ఎ అశోక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ డైరెక్టర్ రవిశంకర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షణ్ముగం, ఎవిఐ కట్టా సుబ్బరాజు, యానాం బిజెపి ప్రెసిడెంట్ కనకాల రాజు, కొంకె రవికుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకి ఘన నివాళి

పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి - యానాం

జ్యోతిరావు పూలే వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఎఒ మునిస్వామిలు సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐ కళాశాల సమీపంలో ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ షణ్ముగం, ఎస్ఐ వీరభద్రస్వామి, కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణ సుధాకర్, కెఎల్‌వి ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచితంగా కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఎంఎల్ఎ కార్యాలయంలో లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ హైదరాబాద్ వారి అనుబంధ సంస్థ రాజేశ్వరి రామకృష్ణ లయన్స్ వైద్యశాల సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రెండో విడతగా మంగళవారం 256 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించిన్నట్లు లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ అధ్యక్షులు పులవర్తి శ్రీను తెలిపారు. దానిలో 20 మందిని శాస్త్ర చికిత్స కొరకు జగ్గంపేట ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సహకారంతో త్వరలో 94 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

నేడు మహా లక్షార్చన

ప్రజాశక్తి - యానాం

ప్రముఖ వ్యాపారవేత్త కాటంశెట్టి వెంకట రామూర్తి ఆధ్వర్యంలో స్థానిక యానాం బైపాస్ రహదారిలోని ఆయన స్వగృహం వద్ద అయ్యప్ప స్వాముల 108 కలశపూజ, మహా లక్షార్జున కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప స్వాములు పీఠం బందం మంగళవారం తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి గణపతి హోమం, 8 గంటల నుంచి వడి, మధ్యాహ్నం స్వాములకు భిక్ష, 6 గంటల నుంచి కలశపూజ, లక్షార్చిన పూజ, పడిపూజ ఉంటుందన్నారు. ఈ పూజలకు ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ హాజరవుతారన్నారు. యాత్రికులు విచ్చేసి పూజలు తిలకించి స్వామివారి ప్రసాదాల స్వీకరించాలని కోరారు.

రబీ సాగుకు సన్నద్ధం కావాలి

ప్రజాశక్తి - కరప, కాజులూరు

కాజులూరు సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్

ఈ ఏడాది రబీ సాగుకు రైతులంతా సన్నద్ధం కావాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్ సూచించారు. కరప మండలంలోని పాతర్లగడ్డ గ్రామంలో పూర్ణోదయ ఆగ్రోఫుడ్స్ రైస్ మిల్లును జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయకుమార్ పరిశీలించారు. ఈ ఏడాది నుంచి అమలు చేసిన జిపిఎస్ విధానం పనితీరు, అమలు చేయుచున్న విధానం, పని విధానంపై ఆరా తీశారు. అనంతరం రైతుల కల్లాలు వద్దకి వెళ్ళి ధాన్యం కొనుగోలు విధానం, మద్దతు ధర, నాణ్యత ప్రమాణాలు మొదలయిన వాటిపై రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. పాతర్లగడ్డ(కెఎంజి కాలువ)ను సర్పంచ్ నాగిరెడ్డి ఏసుబాబుతో కలిసి పరిశీలించారు. కాలువలో ఎక్కువగా తూటికాడ, గుర్రపుడెక్క ఎక్కువగా ఉన్నాయని, దాళ్వా సమయానికి నీటి సరఫరాకు ఇబ్బంది ఉంటుందని రైతులు తెలిపారు. సంబంధిత ఇరిగేషన్ అధికారులతో తగు చర్యలు నిమిత్తం మాట్లాడి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కరప సబ్ డివిజన్ ఎడిఎ కె.బాబురావు, ఎఒ వివి.రాజేష్,తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాజులూరు మండలంలోని బంధనపూడి, మతుకుమిల్లి తర్లంపూడి, దుగ్గుదూరు, కోలంక గ్రామాల్లో రబీ సాగు సన్నద్ధతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ 2023-24 రబీ సాగుకు రైతులు సన్నద్ధం కావాలని, నారుమడులు, వెదలు వేయడం అనేవి డిసెంబర్ 10వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. డిసెంబర్ నెలాఖరు నాటికి ఊడుపులు పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు కొప్పిశెట్టి స్వామి నాయుడు, దంతులూరి వెంకట నరసింహరాజు, భూపతిరాజు రామచంద్రరాజు, నామ సూరిబాబు మాట్లాడుతూ కాలువలు పూర్తిస్థాయిలో నీరు రాకపోవడంతో రైతులు ఇబ్బందులు గురవుతున్నామని తెలిపారు. కాజులూరు మండలంలో ఇప్పటివరకు 20 శాతం ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరప ఎడిఎ బాబురావు, ఎఒ వి.అశోక్, సర్పంచ్‌లు నరాల బాలరాజు, దేగల తిరుమల వేణి సత్యనారాయణ, సహకార సంఘ అధ్యక్షులు రేమిళ్ల చిట్టియ, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వైసిపి ఎంపిపిలు

టిడిపిలో చేరిన ఎంపిపిలతో లోకేష్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఇటీవల ప్రతిపాడు నియోజకవర్గంలో వైసిపికి రాజీనామా చేసిన ఎంపిపిలు టిడిపిలో చేరారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాద యాత్రలో మంగళవారం వారు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, రౌతులపూడి ఎంపిపి గంటుమళ్ళ రాజ్యలక్ష్మి, బద్రవరం ఎంపిటిసి సభ్యులు కొప్పుల బాబ్జి, తూర్పు లక్ష్మీపురం సర్పంచ్ డాక్టర్ వీరంరెడ్డి నాగ భార్గవి ప్రత్తిపాడు టిడిపి ఇన్‌ఛార్జ్ వరుపుల సత్యప్రభ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, రాష్ట్ర కార్యదర్శి వివిఎన్ రాజేష్‌ల సమక్షంలో లోకేష్ వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి టిడిపి విజయానికి కృషి చేస్తామని తెలిపారు.

నూతన పరిజ్ఞానాన్ని తెలుసుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

సదస్సులో మాట్లాడుతున్న నాయుడు

నేటి ఆధునిక యుగంలో వస్తున్న నూతన పరిజ్ఞానాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు సూచించారు. స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం 'సైబర్ సెక్యూరిటీ'పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ నూతన పరిజ్ఞానాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని, నేడు ఏఐ టెక్నాలజీ, డేటా సైన్స్ మరియు మిషన్ లెర్నింగ్ టెక్నాలజీలపై విద్యార్థులు దృష్టి సారించాలని తెలిపారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ సెక్యూరిటీపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అన్నారు. విశాఖపట్నంకి చెందిన సైబరాత్రేయ సంస్థ వ్యవస్థాపకులు ఉదయ్ నారాయణ ఆధునిక సాంకేతిక రంగంలో డేటా సైన్స్ ప్రాధాన్యతపై వివరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డేటా సైన్స్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో సైబరాత్రేయ సభ్యులు రవి శర్మ, సాయి జస్వంత్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జ్ మూర్తి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వివిఎస్ఎన్.కుమార్, డేటా సైన్స్ ఇన్‌ఛార్జ్ జి. విజయలక్ష్మి, ఐ.రాజేష్ కుమార్, కృష్ణచంద్రిక పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమం సాధ్యం

జెండాను ఆవిష్కరిస్తున్న సుదర్శన్

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

పేద ప్రజలకు సంక్షేమ పథకాలు కావాలంటే జగన్ మళ్లీ మనకు కావాలని వైసిపి మండల అధ్యక్షులు ఆనాల సుదర్శన్ అన్నారు. మంగళవారం కొమరగిరి గ్రామంలో వైసిపి జెండాను ఆవిష్కరించారు. జగన్ మళ్లీ ఎందుకు కావాలో ప్రజలకు వివరించారు. పార్టీలకు అతీతంగా హరుకులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వైసిపి పాలనలోనే అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శెట్టిబత్తిన నాని, మండల బూత్ కన్వీనర్ ఉమ్మిడి జాను, ఉప సర్పంచ్ మేడే యనమలరెడ్డి, సొసైటీ అధ్యక్షులు గొల్లపల్లి సత్యనారాయణ, నురుకుర్తి వెంకటలక్ష్మి, కటారి చంటిబాబు, దాసరి పెద్దకాపు, మేడే సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

తప్పులతడకగా ముసాయిదా ఓటర్ జాబితా

ప్రజాశక్తి - కాకినాడ

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న కొండబాబు

కాకినాడ జిల్లాకు సంబంధించి ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ల జాబితా ముసాయిదా తప్పుల తడకగా ఉందని మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు విమర్శించారు. కాకినాడ జిల్లాకు సంబంధించి విడుదల చేసిన ముసాయిదాపై ఉన్న అనుమానాలను జిల్లా ఎన్నికల అధికారికి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో డబుల్ ఎంట్రీస్, డూప్లికేట్ ఐడిస్, మల్టీపుల్ ఎంట్రీస్, ఒకే ఇంటిలో ఒక డోర్ నెంబర్ తో పది కంటే ఎక్కువ ఉన్న ఓటర్లు, జీరో డోర్ నెంబర్స్ ఉన్న ఓటర్లు యధావిధిగా ప్రచురింపబడ్డాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 17,230 మరణించిన, 5553 డబుల్ ఎంట్రీ, 8681 మైగ్రేటెడ్, 19,188 డూప్లికేట్, జీరో డోర్ నెంబర్ 653పైన, 17,589 నాన్ అవైలబుల్ ఓట్లు యధావిధంగా ప్రచురింపబడ్డాయని, తెలిపారు. వీటిపై గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, ఓమ్మి బాలాజీ, ఎండీ ఖాన్, ఆన్సర్, మెంటారావు, కలిదిండి సురేష్, జొన్నాడ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి - కరప

సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యమని జడ్‌పిటిసి వై.సుబ్బారావు, ఎంపిపి శ్రీలక్ష్మి అన్నారు. మంగళవారం వాకాడలో వై నీడ్స్ ఎపి జగన్ కార్యక్రమం సర్పంచ్ అడబాల సత్యప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పేద ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల పుస్తకాలను, గ్రామంలో జరిగిన అభివృద్ధి యొక్క వివరాలను ముద్రించిన పత్రాలను ప్రజలకు అందించారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు చెక్కపల్లి ఫకీర్రావు, పెదకొత్తూరు సర్పంచ్ చింతా నాగలక్ష్మి, వైసిపి మండల అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు, సచివాలయ కన్వీనర్ కాదా వెంకటేశ్వర రావు, వాకాడ ఉప సర్పంచ్ మోకన ధనరాజు, తదితరులు పాల్గొన్నారు.

భూ బదలాయింపు పట్టాల పంపిణీ

ప్రజాశక్తి - కరప

మండలంలోని అసైన్డ్ ల్యాండ్‌కు సంబంధించి భూబదలాయింపు హక్కులు కల్పిస్తూ 125 మంది లబ్ధిదారులకు పట్టాలు మంజూరు చేశారు. మంగళవారం జరిగిన సమావేశంలో జడ్‌పిటిసి వై.సుబ్బా రావు, ఎంపిపి శ్రీలక్ష్మి, సర్పంచ్ నక్కా అప్పలస్వామి, తహశీల్దార్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం అసైన్డ్ ల్యాండ్‌పై పూర్తి హక్కులు కల్పిస్తూ చట్టం తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షుడు సొంత ఈశ్వరరావు, ఆర్ఐ మాచర్రావు, చింత బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదుకు 202 దరఖాస్తులు

ప్రజాశక్తి - పెద్దాపురం



రాజకీయ పార్టీలనాయకులతో చర్చిస్తున్న సీతారామారావు

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో నిర్వహిస్తున్న ఓటర్స్ జాబితా సవరణ ప్రక్రియలో కొత్తగా ఓటర్ నమోదుకు 202 దరఖాస్తులు వచ్చాయని ఆర్‌డిఒ, ఎన్నికల అధికారి జె.సీతారామారావు తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరణం లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన వారికి సంబంధించి 165, ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులకు సంబంధించి 230 దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిపై రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు రంది సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే అభివృద్ధి : దవులూరి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

మాట్లాడుతున్న దవులూరి దొరబాబు

అభివృద్ధి, సంక్షేమానికి సిఎం జగన్ మళ్లీ కావాలని హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. స్థానిక గాందిబొమ్మ సెంటర్‌లోని రైతు భవన్‌లో ఎపికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం మంగళవారం జరిగింది. తొలుత పార్టీ జెండాను నాయకులు ఎగుర వేశారు. అనంతరం సచివాలయాల పరిధిలో సంక్షేమ పథకాల బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, వైస్ ఛైర్మన్‌లు ఊబా జాన్ మోసెస్, గోకిన సునేత్రా దేవి, పట్టణ అధ్యక్షులు మద్దాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జె రామారావు, కౌన్సిలర్‌లు యార్లగడ్డ జగదీష్, పితాని కృష్ణ, నేతల హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

తూ॥గో॥జిల్లా, డో.నెం. 2-71/1, దారవరం, చాగల్లు మండలం, కర్రి సీత, భర్త: నాగేశ్వరరావు అను నా యొక్క పాస్‌పోర్టు నెం. ఎస్3912787 ది. 16-11-2023న నా స్వగ్రామము అయిన దారవరం జిరాక్స్ సెంటర్‌కి వెళ్ళుచుండగా దారి మార్గములో నా యొక్క పాస్‌పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

కర్రి సీత, భర్త: నాగేశ్వరరావు
సెల్: 8374484752

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని తూర్పు పాకలు గ్రామంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్, ఆయా పోస్టుల భర్తీకి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ జి.ఉష ఒక ప్రకటనలో తెలిపారు. తూర్పుపాకలు గ్రామంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడి వర్కర్, ఆయా పోస్టులు జనరల్ కేటగిరీకి కేటాయించారన్నారు. 2023 జూలై 1 నాటికి 21 సంవత్సరాలు నిండి 10వ తరగతి ఉత్తీర్ణులైన స్థానికులైన వివాహిత మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. తమ దరఖాస్తులను డిసెంబర్ 7వ తేదీలోగా అందజేయాలన్నారు. విద్యార్హత, కులం, వయసు, స్థానికత ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి - కాకినాడ

పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ ద్వారంపూడి

ప్రభుత్వ పథకాలు అందుకునేందుకు అర్హత ఒక్కటే ప్రామాణికమని ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అన్నారు. స్థానిక 36, 37 డివిజన్లకు సంబంధించి పెగోడ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సంబంధించిన ప్రదర్శన ఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ, వాలంటరీ వ్యవస్థ ద్వారా పారదర్శకమైన పాలన అందిస్తున్నామన్నారు. ముఖ్యంగా ఇంటింటికి వెళ్ళి లబ్ధిదారులను గుర్తించడంతోపాటు వారి ఖాతాల్లోనే నేరుగా సంక్షేమ ఫథకాల లబ్ధిని అందిస్తోన్న ఏకైక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైసిపి నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఎఎంసి ఛైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఇంధన వనరుల పొదుపు అవసరం

ప్రజాశక్తి - కాకినాడ

భవిష్యత్తు తరాల కోసం ఇంధనవనరులను పొదుపుగా వినియోగించాలని జెఎన్‌టియుకెఉపకులపతి ప్రొఫెసర్ జివిఆర్ ప్రసాద్‌రాజు సూచించారు. మంగళవారం సెనేట్ హాల్లో జెఎన్‌టియుకె స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్, సిరి ఎక్సర్జీ కార్బన్ అడ్వయిజరీ సర్వీసెస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగాన్ని తగ్గించే రేటింగ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ విద్యుత్‌ను ఆదా చేసే గృహోపకరణాలపై ప్రజల్లో అవగాహన కల్పించి భవిష్యత్తు తరాలకు ఇంధనవనరులు అందించేలా ప్రతీ ఒక్కరు తమ వంతు కృషి చేయాలని సూచించారు. రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, ప్రొఫెసర్ ఎం.రమేష్, ఉపన్యాసకులు డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం, ఐవి. రమేష్ కుమార్‌లు విద్యుత్ ఆదాపై అవగాహన కల్పించారు. అనంతరం సిరి ఎక్సర్జీ కార్బన్ అడ్వయిజరీ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్రహ్మణ్యం అతిథులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

రాష్ట్రంలో మద్యాన్ని పూర్తిగా నిషేధించాలి

ప్రజాశక్తి - కాకినాడ

మద్యం నిషేధంపై ప్రచారం చేస్తున్న బృందం

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో మద్యాన్ని పూర్తిగా నిషేధించాలని మద్యపాన నిషేధ ప్రసార కమిటీ నాయకులు తలుపులయ్య, చంటి, డాక్టర్ ఎన్ సూర్యనారాయణ, లక్ష్మీ, కాంతమ్మ, అమ్మాణి డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ కృతికా శుక్లాను కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా సారా, మద్యం ఏరులై పారుతుందన్నారు. మద్యం వల్ల చాలా దారుణాలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 23న మండపేట మండలం కేశవరం గ్రామానికి చెందిన సరోజినీ (60) అనే ఆమెను మద్యానికి డబ్బులు ఇవ్వలేదని సొంత కొడుకే కర్రతో కొట్టి చంపడం బాధించిందని తెలిపారు. ఆ సంఘటన ప్రతి ఒక్కరిని తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. వీటన్నింటికీ కారణమైన మద్యం మహమ్మారిని పూర్తిగా అరికట్టాలని కోరారు. మద్యపాన రహిత సమాజం కోసం సిఎం జగన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు.

నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి - కం - మోటారు యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్, పశ్చిమగోదావరి జిల్లా

M.V.O.P. No. 46/2022

Between:

1. శ్రీమతి సంకు కాశీఅన్నపూర్ణ -పిటీషనరు

మరియు

1. శ్రీ మిద్దే మహేష్
2. శ్రీ తుమ్మలూరి వెంకట సుబ్బయ్య (డైడ్)
3. శ్రీమతి తుమ్మలూరి రంగమ్మ & వగైరా

(2వ రెస్పాండెంటు మరణించినందున 3 టు 6 రెస్పాండెంట్లు వారసులుగా ఈ వాజ్యములో చేర్చబడియున్నారు)

-రెస్పాండెంట్లు

టు:

1, 3, 4, 5 & 6 రెస్పాండెంట్లు:

1. మిద్దే మహేష్, తండ్రి: దేవ కరుణమ్మ, నివాసం: హైదరాబాద్, తెలంగాణా.
3. తుమ్మలూరి రంగమ్మ, భర్త: లేటు వెంకట సుబ్బయ్య
4. తుమ్మలూరి సురేంద్ర, తండ్రి: వెంకట సుబ్బయ్య
5. తుమ్మలూరి నాగలక్ష్మి, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య
6. తుమ్మలూరి వెంకట సుబ్బమ్మ అనే బుజ్జి, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య, నివాసం: డోర్ నెం. 28-1610-డి-5, గూడ్స్ షెడ్డు, నంద్యాల, కర్నూలు, ఎ.పి. - 518501.

పై నెంబరు పిటీషన్‌లో 1, 3, 4, 5 మరియు 6 రెస్పాండెంట్లు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున నోటీసులు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా అమలుపరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున, **ది. 01-12-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 01-12-2023

యస్.నాగ మునీంద్ర
వై.ప్రకాశరావు

స్థలం: కొవ్వూరు | అడ్వకేట్స్, కొవ్వూరు
తేది: 28-11-2023 | సెల్: 9949924048

నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి - కం - మోటారు యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్, పశ్చిమగోదావరి జిల్లా

M.V.O.P. No. 47/2022

Between:

1. శ్రీమతి సిద్ధన సారూపారాణి -పిటీషనరు

మరియు

1. శ్రీ మిద్దే మహేష్
2. శ్రీ తుమ్మలూరి వెంకట సుబ్బయ్య (డైడ్)
3. శ్రీమతి తుమ్మలూరి రంగమ్మ & వగైరా

(2వ రెస్పాండెంటు మరణించినందున 3 టు 6 రెస్పాండెంట్లు వారసులుగా ఈ వాజ్యములో చేర్చబడియున్నారు)

-రెస్పాండెంట్లు

టు:

1, 3, 4, 5 & 6 రెస్పాండెంట్లు:

1. మిద్దే మహేష్, తండ్రి: దేవ కరుణమ్మ, నివాసం: హైదరాబాద్, తెలంగాణా.
3. తుమ్మలూరి రంగమ్మ, భర్త: లేటు వెంకట సుబ్బయ్య
4. తుమ్మలూరి సురేంద్ర, తండ్రి: వెంకట సుబ్బయ్య
5. తుమ్మలూరి నాగలక్ష్మి, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య
6. తుమ్మలూరి వెంకట సుబ్బమ్మ అనే బుజ్జి, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య, నివాసం: డోర్ నెం. 28-1610-డి-5, గూడ్స్ షెడ్డు, నంద్యాల, కర్నూలు, ఎ.పి. - 518501.

పై నెంబరు పిటీషన్‌లో 1, 3, 4, 5 మరియు 6 రెస్పాండెంట్లు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున నోటీసులు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా అమలుపరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున, **ది. 01-12-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 01-12-2023

యస్.నాగ మునీంద్ర
వై.ప్రకాశరావు

స్థలం: కొవ్వూరు | అడ్వకేట్స్, కొవ్వూరు
తేది: 28-11-2023 | సెల్: 9949924048

నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి - కం - మోటారు యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్, పశ్చిమగోదావరి జిల్లా

M.V.O.P. No. 48/2022

Between:

1. శ్రీమతి తోట లక్ష్మీప్రసన్న -పిటీషనరు

మరియు

1. శ్రీ మిద్దే మహేష్
2. శ్రీ తుమ్మలూరి వెంకట సుబ్బయ్య (డైడ్)
3. శ్రీమతి తుమ్మలూరి రంగమ్మ & వగైరా

(2వ రెస్పాండెంటు మరణించినందున 3 టు 6 రెస్పాండెంట్లు వారసులుగా ఈ వాజ్యములో చేర్చబడియున్నారు)

-రెస్పాండెంట్లు

టు:

1, 3, 4, 5 & 6 రెస్పాండెంట్లు:

1. మిద్దే మహేష్, తండ్రి: దేవ కరుణమ్మ, నివాసం: హైదరాబాద్, తెలంగాణా.
3. తుమ్మలూరి రంగమ్మ, భర్త: లేటు వెంకట సుబ్బయ్య
4. తుమ్మలూరి సురేంద్ర, తండ్రి: వెంకట సుబ్బయ్య
5. తుమ్మలూరి నాగలక్ష్మి, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య
6. తుమ్మలూరి వెంకట సుబ్బమ్మ అనే బుజ్జి, తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య, నివాసం: డోర్ నెం. 28-1610-డి-5, గూడ్స్ షెడ్డు, నంద్యాల, కర్నూలు, ఎ.పి. - 518501.

పై నెంబరు పిటీషన్‌లో 1, 3, 4, 5 మరియు 6 రెస్పాండెంట్లు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున నోటీసులు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా అమలుపరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున, **ది. 01-12-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 01-12-2023

యస్.నాగ మునీంద్ర
వై.ప్రకాశరావు

స్థలం: కొవ్వూరు | అడ్వకేట్స్, కొవ్వూరు
తేది: 28-11-2023 | సెల్: 9949924048